www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
సోమవారం
09-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 79
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

## యథేచ్ఛగా క్రషర్ పనులు !

- హైకోర్టు స్టే ఉన్నా పట్టించుకోని వైనం
- రాళ్లకత్వలో అక్రమ క్రషింగ్ పనులు
- అధికారులకు గ్రామస్తుల మెమోరాండం



2

# తెల్లాపూర్ కబ్జా రాజకీయం!


## ఉత్తర ప్రత్యుత్తరాల డ్రామా.. కబ్జాదారులకు వరం






- ఉమ్మడి సర్వే పేరుతో కాలయాపన
- కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి హారతి
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారా?
- అదనపు కలెక్టర్ వద్ద ఎ బ్లాక్ వివాదం
- నెలలుగా ప్రజావాణి దరఖాస్తు

3



సంగారెడ్డి జిల్లాలోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన తెల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూముల రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. 'ప్రజావాణి' వేదికగా ఫిర్యాదులు అందుతున్నా, మంత్రులు ఆదేశాలు జారీ చేసినా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారకపోవడం చర్చనీయాంశంగా మారింది. అధికారుల మౌనం వెనుక కుమ్మక్కు ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెల్లాపూర్ ఎ బ్లాక్ లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా అధికారుల్లో చలనం రావడం లేదు. రెవెన్యూ అధికారులు నివేదికలు ఇచ్చినా ఉన్నతాధికారులు నిద్రావస్థలో మగ్గుతున్నారు. సాక్షాత్తు రెవెన్యూ శాఖా మంత్రి ఆదేశాలు జారీ చేసినా పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు. అధికారులు తప్పించుకోవడానికి కేవలం లేఖల పరంపర కొనసాగిస్తూ కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. (రామచంద్రపురం-సిరి న్యూస్ )














## సర్వైకల్ క్యాన్సర్ నివారణకు చర్యలు

- హెచ్‌పివి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- సుమారు 12500 మంది బాలికల గుర్తింపు
- తల్లిదండ్రుల సమక్షంలో వ్యాక్సిన్ అందించాలి
- 14-15 ఏళ్ల మధ్యలో వయస్సు వారికే
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

4




ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ఆదివారం సంగారెడ్డి జనరల్ ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.

సంగారెడ్డి, మార్చి 8(సిరి న్యూస్)



## గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి చర్యలు

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- దోమడుగు నల్లపోచమ్మ జాతరలో ఎమ్మెల్యే

5

## ఆధ్యాత్మిక సందడిలో వీరభద్ర స్వామి ఆలయం

- భక్తి పరవశంలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు
- అర్చకులకు వస్త్రాలు సమర్పణ
- బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఆదివారం రాత్రి నందీశ్వర వాహన సేవలో స్వామివారి ఊరేగింపు

5





# మొరం తరలింపుపై రైతుల ఆందోళన

## తహసీల్దార్ కు మెమోరాండం అందించిన రామకృష్ణ

**జిన్నారం మార్చ్ 08 (సిరి న్యూస్) :**

జిన్నారం మున్సిపాలిటీ రాళ్లకత్వలోగ్రామం లో 286 సర్వే నంబర్ నుంచి మొరం తరలింపుపై రైతుల ఆందోళన - తహసీల్దార్‌కు మెమోరాండం రాళ్లకత్వ గ్రామంలో 286 సర్వే నంబర్ నుంచి మొరం ఎల్ ఈడి ప్లాంట్ కు తరలిస్తున్న నేపథ్యంలో స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూముల్లో ఉన్న మొరాన్ని తరలించవద్దని కోరుతూ గ్రామ ప్రజలు, రైతులు కలిసి రెవెన్యూ తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆది గీత రామకృష్ణ మాట్లాడుతూ, 286 సర్వే నంబర్‌లో రైతుల భూముల్లో ఉన్న మొరాన్ని అనుమతి లేకుండా తరలించడం తగదని తెలిపారు. రైతుల హక్కులను కాపాడాలని, వెంటనే మొరం తర లింపును నిలిపివేయాలని అధికారులను కోరారు.గ్రామ ప్రజలు కూడా మాట్లాడుతూ, తమ భూములకు నష్టం కలిగేలా మొరం తరలిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు






- హైకోర్టు స్టే ఉన్నా పట్టించుకోని వైనం
- రాళ్లకత్వలో అక్రమ క్రషింగ్ పనులు
- అధికారులకు గ్రామస్తుల మెమోరాండం

# యథేచ్ఛగా క్రషర్ పనులు!

**జిన్నారం మార్చ్ 08 (సిరి న్యూస్ )** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో నూత నంగా నిర్మిస్తున్న క్రషర్ యూనిట్లపై గతంలో హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ, కోర్టు ఆదేశాలను పట్టించుకో కుండా క్రషర్ యజమానులు దొంగచాటుగా పనులు కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాళ్లకత్వ గ్రామానికి చెందిన ప్రజలు సంబంధిత అధికారులను కలిసి హైకోర్టు ఇచ్చిన స్టేటస్ కో ఆర్డర్ ప్రతులను అందజేస్తూ మె మోరాండం సమర్పించారు. కోర్టు స్పష్టంగా పనులు నిలిపివేయాలని ఆదేశించినప్పటికీ, రాత్రి సమయం లో రహస్యంగా క్రషర్ పనులు జరుగుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో పర్యావరణా నికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా ఈ క్రషర్ యూనిట్లు కొనసాగుతాయనే ఆందోళన వ్యక్తం చేసిన గ్రామస్తులు, అధికారులు వెంటనే స్పందించా లని కోరారు. రాత్రి, పగలు నిరంతరం మానిటరింగ్ నిర్వహించి ఎటువంటి పనులు జరగకుండా చూడాలని సంబంధిత శాఖలకు విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుని క్రషర్ పనులను పూర్తిగా నిలిపివేయాలని రాళ్లకత్వ గ్రామస్తులు డిమాండ్ చేశారు.







# తెల్లాపూర్ కబ్జా రాజకీయం!

## ఉత్తర ప్రత్యుత్తరాల డ్రామా.. కబ్జాదారులకు వరం

- ఉమ్మడి సర్వే పేరుతో కాలయాపన
- కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి హారతి
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారా?
- అదనపు కలెక్టర్ వద్ద ఎ బ్లాక్ వివాదం
- నెలలుగా ప్రజావాణి దరఖాస్తు





సిరి
ప్రభుత్వ భూమి కాజేస్తున్న మాయగాళ్ళు!?


సిరి
కబ్జాకోరులకు మరో షాక్?


సిరి
కబ్జాకోరల్లో హెచ్ఎండీఏ భూమి!?


సిరి
కంచికి చేరని తెల్లాపూర్ ఎ బ్లాక్ కథ!

(రామచంద్రపురం - సిరి న్యూస్ ): తెల్లాపూర్ ఎ-బ్లాక్‌లో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని బాధితులు ఆధారాలతో సహా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన గత స్థానిక తహసీల్దార్ భూమిని పరిశీలించి వివరణాత్మక నివేదిక సమర్పించారు.

### ఉమ్మడి సర్వేకు ఆదేశాలు... కానీ అమలు ఎక్కడ?...

వాస్తవాలను గుర్తించిన గత తహసీల్దార్ సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌కు తక్షణమే ఉమ్మడి సర్వే నిర్వహించాలని నివేదించినప్పటికీ, ఇప్పటివరకు ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. దీనితో అధికారుల మధ్య సమన్వయ లోపమా? లేక కావాలనే కాలయాపన చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### మంత్రి ఆదేశాలు కూడా పట్టించుకోలేదా?..

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ భూముల కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అయితే తెల్లాపూర్ మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు ఆ ఆదేశాలను సైతం పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది.

### లేఖల పరంపరతోనే కాలక్షేపం

రెవెన్యూ, హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులు లేఖల మార్పిడితోనే వ్యవహారాన్ని నడిపిస్తూ బాధ్యత నుంచి తప్పుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి సర్వే పేరుతో ఫైళ్లను అటూ ఇటూ తిప్పుతూ కబ్జాదారులకు నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు సమయం కల్పిస్తున్నారనే వాదన బలంగా ఉంది.

### అక్రమ నిర్మాణాల అనుమతులపై ప్రశ్నలు...


కబ్జా చేసిన స్థలాల్లోనే అక్రమంగా భవన నిర్మాణాలకు అనుమతులు ఎలా లభిస్తున్నాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కబ్జాదారులకు పరోక్షంగా సహకారం అందుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల అండదండలు లేకుండా కబ్జాల పర్వం ఎలా కొసాగుతుందని ప్రశ్నిస్తున్నారు. ఆమ్యామ్యాలకు కక్కుర్తి పడి అధికారులు పూర్తి వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గుతున్నారా?..

గతంలో జిల్లా కలెక్టర్‌కు కూడా ఈ అంశంపై ఫిర్యాదులు అందినప్పటికీ, క్షేత్రస్థాయిలో స్పష్టమైన చర్యలు కనిపించలేదని ప్రజా సంఘాలు చెబుతున్నాయి. కబ్జాదారుల వెనుక ఉన్న రాజకీయ బలం కారణంగానే అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ రకంగా రాజకీయ నేతల అండలతోనే అధికారులు సైతం కబ్జాదారులకు మద్దతునిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

### తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్..

కళ్లముందే ప్రభుత్వ భూమి కరిగిపోతుండగా, అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఉమ్మడి సర్వే నిర్వహించి, కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


To
The Hon'ble Minister for Revenue,Housing & I&PR
Shri Ponguleti Srinivas Reddy garu
Telangana state

26/10/2024.

Subject: Complaint on illegal HMDA land occupation.

Respected Sir,


With great regret I, G Niranjan Rao Social Worker & Telangana Activist would like to inform you of the illegal occupation of land in our Tellapur Sy no 324... Sangareddy District...The said Sy no land is a Litigant land for over the past few years... Where some parts of sy no 323, 324, 324,325,326 are assinged lands, Ex Servicemen, political Suffers, Patta land's ...During the Ex Chief minister of United Andra Pradesh Shri Rajashekar Reddy tenure the government has acquired Some extent of around 400 acres land for taking up Techno City Project...But due to some reasons the project was not initiated Successfully..Since then the HMDA Authorities have erected Iron Fencing to Protect Entire land from Encroachers....In Recent years basing on the hon'ble High court order's the previous government has issued a Memo No 10095/Assn.IV/A2/2014-14, The Government has decided that an extent of Ac.30.14 gts situated in Sy no 323/6 323/4, 324/2 ,325/2 shall be treated on par with the patta lands,in Compliance with court order's...Which are in lay out of the Industrial Employees Co operative House building Society..
But the encroachers have been trying to encroach beyond these lands and occupy some lands...
There are many open spaces and some of them were included in the Techno City Project.. but recently some Realtors and land brokers have forcibly demolished the Fencing of techno city lands & taken over the Plots and registered by manipulating the Sy nos Which are not in the Industrial Employees Co operative House building Society... They have started erecting multi-storeyed buildings. Not only that they have also captured a part of the land belonging to the municipality and a portion of the road. If proper measures aren't taken, they will soon convert these valuable, & Precious Asset lands of HMDA into Private Concrete Jungle....


So I would be highly obliged if you would kindly take a look into the matter and take some appropriate measures to curb this illegal occupation. I am waiting for your co-operation in this situation.

Endt. No: 1465 Min (Rev., H, I&PR)
Dated: 4/11/2024

Thanking you
Yours faithfully,
G NIRANJAN RAO
9652999369.

(PONGULETI SRINIVASA REDDY)
Minister for Revenue, Housing & I&PR
Government of Telangana.




GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE TAHSILDAR, RAMCHANDRAPURAM MANDAL, SANGAREDDY DISTRICT

Lr.No.B1/4298/2025 Dated: 26.05.2025

To
The Revenue Divisional Officer,
Sangareddy Division,
Sangareddy District

Sir,


Sub:- PrajaVani - Sangareddy District & Division - Ramachandrapuram Mandal - Tellapur Village - Prajavani petition filed by Sri G. Niranjan Rao - Detailed report submitted - Reg.

Ref:- A/o. Grievance filed by Sri G. Niranjan Rao vide No JC001/E/2025/00030 & JC001/E/2025/00060

&&&&

I invite kind attention to reference cited, where in the applicant i.e., Sri G. Niranjan Rao has filed a grievance application in Prajavanivide No JC001/E/2025/00060 & JC001/E/2025/00060 regarding illegal encroachment in Govt. Land bearing Sy.No.324 situated at Tellapur Village of Ramachandrapuram Mandal.

In this regard, it is to submit that, Sri G. Niranjan Rao, Social Worker & Telangana Activist has filed a representation before the Hon'ble Minister for Revenue, Housing & I&PR, Telangana Dated:04.11.2024 and forwarded to this office and stating that, illegal occupation of land in Sy.No 324 situated at Tellapur Village of Ramachandrapuram Mandal, Sangareddy District. Vide this office Lr.No.B/10069/2024, Dated:20.11.2024 has addressed a letter to the District Collector, Sangareddy with a request to kindly address a letter to the Assistant Director, Survey & Land Records, Sangareddy, HMDA to conduct Joint Inspection along with Revenue Officials to survey the subject lands and to fix the boundaries for protecting the Govt. Lands form the encroachers.


letter to the Assistant Director, Survey & Land Records, Sangareddy, HMDA authorities to conduct Joint Inspection along with Revenue Officials to survey the subject lands and to fix the boundaries for protecting the Govt. Lands form the encroachers.

In view of the above, I request to issue necessary instructions to the concern authorities to protect the valuable Government land in respect of the Sy.No.324 situated at Tellapur village of Ramachandrapuram Mandal.

This is submitted for kind information and necessary action.

Encl: (As above)


Yours faithfully,
Tahsildar,
Ramachandrapuram (M)

Copy submitted to the applicant Sri G. Niranjan Rao , @5251, BHEL Mac Society, BHEL, Ramachandrapuram, Cell: 9652999369.

Copy submitted to the District Collector, Sangareddy for favour of kind information.

Copy submitted to the Revenue Divisional Officer, Sangareddy for favour of kind information.




- హెచ్‌పివి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- సుమారు 12500 మంది బాలికల గుర్తింపు
- తల్లిదండ్రుల సమక్షంలో వ్యాక్సిన్ అందించాలి
- 14-15 ఏళ్ల మధ్యలో వయసు వారికే..
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

# సర్వైకల్ క్యాన్సర్ నివారణకు చర్యలు

**సంగారెడ్డి, మార్చి 8(సిరి న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ఆదివారం సంగారెడ్డి జనరల్ ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 12,500 మంది బాలికలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఈ బాలికలందరికీ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# మహిళా భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం

- మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి
- గుమ్మడిదలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**గుమ్మడిదల, మార్చి 8 ( సిరి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుమ్మడిదలలోని స్వయం సహాయక సంఘాలు ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని మున్సిపల్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి భవన నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి అమలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మహిళా భవనం ఏర్పాటు జరిగితే స్వయం సహాయక సంఘాల గ్రూప్ సభ్యులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి సౌకర్యం కలుగుతుందని, మహిళలు తమ కార్యక్రమాలను సులభంగా నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. మహిళల అభివృద్ధి సమాజ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తూ కుటుంబాలనే కాదు సమాజాన్ని కూడా ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యమైనా సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మా వెంకటరామిరెడ్డి, మాధవిసత్యనారాయణ, ప్రమీల సంజీవరెడ్డి, గుమ్మడిదల మాజీ ఎంపీటీసీ లలితా నరసింహారెడ్డి, అనంతారం మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, మెప్మా సభ్యులు బండి లక్ష్మి, బుచ్చమ్మ, అమృత, పడమటి లక్ష్మి, దాసరి సప్న, గ్రూప్ సభ్యులు పంచలింగాల సంతోష, టేకులపల్లి సునీత, స్వయం సహాయక సంఘాల గ్రూప్ అధ్యక్షులు సభ్యులు, మహిళలు అధిక పాల్గొన్నారు.




# ఆధ్యాత్మిక సందడిలో వీరభద్ర స్వామి ఆలయం

- భక్తి పరవశంలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు
- అర్చకులకు వస్త్రాలు సమర్పణ
- బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఆదివారం రాత్రి నందీశ్వర వాహన సేవలో స్వామివారి ఊరేగింపు

**గుమ్మడిదల, మార్చి 8 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి (వీరన్న గూడెం)లో ఉన్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అగ్నిపుత్రుడు, ఉగ్రపుత్రుడిగా పేరుగాంచిన వీరభద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 16వ తేదీ వరకు ఘనంగా కొనసాగనున్నాయి. బ్రహ్మోత్సవాల తొలి రోజు ఆదివారం ఉదయం మంగళ వాయిద్యాల నడుమ బిందు తీర్థంతో స్వామివారి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం అఖండ దీపారాధన, అంకురార్పణ, ధ్వజారోహణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.





ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి దంపతులు, కార్యనిర్వాహణాధికారి శశిధర్ గుప్తా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చక బృందానికి ఆలయ మర్యాదలతో వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ బ్రహ్మోత్సవా కార్యక్రమాలలో ధర్మకర్తలు యాదగిరి గౌడ్, మద్దటి వీరస్వామి, పోతురాజు ఆశ, శ్రీనివాస్ గౌడ్ , బజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు, పూజారి కృష్ణ, కోటేశ్వర్ గౌడ్, భాజ భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్, మడుపతి శివ నాగు, ఆలయ సిబ్బంది సోమయ్య, రవీంద్రమూర్తి, అర్చకులు నరేష్, శ్రావణ్, మఠం వీరేశం, మఠం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నందీశ్వర వాహన సేవలో స్వామివారి ఊరేగింపు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రకాళీ సమేత వీరభద్ర స్వామివారిని నందీశ్వర వాహనంపై ఆలయ ప్రాంగణంలో ఘనంగా ఊరేగించారు. అర్చకులు లయబద్ధంగా స్వామివారి పేరా దండకాలను పఠిస్తూ నందీశ్వర వాహన సేవను ముందుకు నడిపించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు వివిధ వాహన సేవలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి చర్యలు

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- దోమడుగు నల్లపోచమ్మ జాతరలో ఎమ్మెల్యే

**గుమ్మడిదల, మార్చి 8 ( సిరి న్యూస్):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో జరిగే ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతల జాతరలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు గ్రామ ప్రజల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తాయని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి కూడా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభి శెట్టి రాజశేఖర్, మద్ది సోనీ శేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పటాన్చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



**నార్సింగి, మార్చి 8 (సిరి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధి జప్తి శివునూరు గ్రామంలో మహిళలకు గ్రామ సర్పంచ్ నరసింహులు ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ గ్రామం లోని మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇంటి వద్దనే చెత్తను వేరు చేసి సేకరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించడం ద్వారా గ్రామంలో పరిశుభ్రత పెరుగుతుందని తెలిపారు. తడి చెత్తను కంపోస్ట్ గా తయారు చేసి వ్యవసాయానికి ఉపయోగించు కోవచ్చు అని, పొడి చెత్తను రీసైక్లింగ్ కు పంపడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకారం అందివ్వగలరని అన్నారు. మహిళలు కుటుంబం మరియు సమాజంలో కీలక పాత్ర పోషిస్తారని, వారు చెత్త వేరు చేసే అలవాటు చేసుకుంటే గ్రామం మరింత పరిశుభ్రంగా మారుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పై బాధ్యత తో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నల్లపోచమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలి



**గుమ్మడిదల, మార్చి 8 (సిరి న్యూస్):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు వార్డులో నిర్వహిస్తున్న నల్లపోచమ్మ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పురపాలక సంఘం వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నల్లపోచమ్మ తల్లి కరుణాకటాక్షాలతో గుమ్మడిదల ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సంతోషసమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పురపాలక సంఘం తరపున నిరంతరం కృషి కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ బోనాల ఉత్సవాల్లో కౌన్సిలర్లు అభిశెట్టి రాజశేఖర్, రాజిరెడ్డి, మద్ది సోనీ శేఖర్ రెడ్డి, వరలక్ష్మి కృష్ణ, ప్రమీల సంజీవరెడ్డి, మాధవి సత్యనారాయణ, పద్మ వెంకట్రాం రెడ్డి, అనంతారం మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లలిత నరసింహారెడ్డి, వెంకటేష్, మురళి, పద్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**పటాన్ చెరు, మార్చి 8, (సిరి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం జీ ఎచ్ ఎం సి పరిధిలోని పారిశుధ్య కార్మిక మహిళలను శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం ఘనంగా సన్మానించారు. సమాజ శుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి అభినందించారు.ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సమాజ ఆరోగ్య రక్షకులని పేర్కొన్నారు. వారు చేసే సేవలు ఎంతో గొప్పవని, వారి కృషి వల్లనే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు. మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారని, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ చిన్న బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సతీష్, తుకారాం, ఆదర్శ, తదితరులు పాల్గొన్నారు.

# మంగంపేట రామాలయ నూతన కమిటీ ఏర్పాటు



**జిన్నారం మార్చ్ 08( సిరి న్యూస్)** జిన్నారం మున్సిపాలిటీ మంగంపేట్ గ్రామంలో రామాలయ నూతన కమిటీ స్థానిక కౌన్సిలర్ మన్నే మానస రఘు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది గుడి చేర్మెన్ వంజరి సత్యనారాయణ, వైస్ చేర్మెన్ మాచబోయిన శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి నక్క నరేందర్ కార్యవర్గ సభ్యులు ఊట్ల నర్సింలు,కట్ట రాజు, చింతలచెరువు బిక్షపతి,కట్ట రాజు, పంబాల రతన్ కుమార్, నక్క చంద్రమౌళి, ఉట్ల మహేష్, కత్తుల నవీన్, కుమ్మరి రాములు, సలహాదారులు మన్నె రఘు,రూపే రావు మహేందర్, కత్తుల రవి కుమార్, జిల్ల రవీందర్, పంబల గణేష్,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# 391వ వారం స్వచ్ఛభారత్



**తూప్రాన్ మార్చ్ 8 సిరి న్యూస్** తూప్రాన్ మండలం లోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ఆదివారం రోజు 391వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు డంపింగ్ యార్డ్ లో సీసీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించడంతోపాటు పరిసరాలను చీపుర్లతో ఊడ్చి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడవరోజు గ్రామంలో తడి పొడి చెత్త పై మహిళా సంఘాలకు పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ అవగాహన కల్పించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలోని మహిళా సమైక్య సభ్యులను సన్మానించారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి వార్డు సభ్యులు పిట్ల వేణు జిన్న కృష్ణ మన్నె తిరుపతి సరిత పరమేష్ గౌడ్ రేఖ నాగరాజ్ గౌడ్ మాధవి స్వామి మాజీ సర్పంచ్ నరసింహులు ఫీల్డ్ అసిస్టెంట్ మేకిన్ యువత పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు..

# మహిళా సమైక్య భవనానికి భూమి పూజ



**కొల్చారం మార్చ్ 8( సిరి న్యూస్)**<మెదక్ జిల్లా మండల కేంద్రం కొల్చారం లో మహిళ సమస్య భవనానికి భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు కొల్చారం గ్రామానికి 10 లక్షల రూపాయల వ్యయంతో మహిళా సమక్య భవనాలు భూమి పూజ కార్యక్రమా న్ని చేపట్టారు కొల్చారం గ్రామంలో మహిళ సమైక్య భవనానికి ఆదివారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ మాట్లాడుతూ కొల్చారం గ్రామానికి రెండు వివో బిల్లింగులు వచ్చాయి ఒక్క బిల్డింగ్ కు మాత్రమే ప్రొసీడింగ్ రావడంతో దాని గురించి భూమి పూజనిర్వహిస్తున్నట్టు తెలిపారు గ్రామంలో మంచినీటి సమస్య డ్రైనేజీ సమస్యలు నూతనంగా వచ్చే సీసీ రోడ్లో పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు అంతేకాకుండా కొల్చారం గ్రామానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి పరిచేందుకు ముందుకు వెళ్తాం అని తెలిపారు వార్డు సభ్యులు కొల్చారం కారోబార్ వడ్ల ప్రభాకర్ సిఏలు స్వరూప సంతోష ఆంజం ఆశన్న గారి శ్రీశైలం చౌరి గారి నర్సింలు దేవన్న గారి ప్రశాంత్ నర్సింలు సంతోష్ భాగేష్ ప్రవీణ్ యాదగిరి డాక్టర్ బాలరాజు కమ్మరి దుర్గ పతి ఆంజనేయులు ప్రజలు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

**నార్సింగి, మార్చి 8 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని భీం రావు పల్లి గ్రామంలో ఎస్.ఎం. సెహగల్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కిష్ట జనార్ధన్, ఫౌండేషన్ మెదక్ ప్రాజెక్ట్ మేనేజర్ గౌతమ్ అధ్యక్షతన శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా సమాజ, గ్రామ అభివృద్ధి లో మహిళల పాత్ర, సమానత్వం, సాధికారత పై గ్రామ స్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌతమ్, జనార్ధన్ మాట్లాడుతూ వ్యవసాయం, నీటి నిర్వహణ, గ్రామాభివృద్ధి లో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. సమాజాభివృది మహిళా సాధికారత పైనే ఆధారపడి ఉంటుందని, మహిళలు అన్ని రంగాలలో ముందుంజలో ఉండాలని అన్నారు. అనంతరం మహిళా సాధికారత పై అవగాహన కల్పించేందుకు "స్నేక్ అండ్ ల్యాడర్" ఆట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్, కృషి సఖి, ప్రాజెక్ట్ టీమ్ సభ్యులు మనిదీప్, విజయ, ప్రగ్యా, మిథిలేష్, విక్రాంత్, చాంద్ బాషా, గ్రామ మహిళలు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలే సమాజానికి శక్తి

▪ ఆర్ ఆర్ నగర్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**రామచంద్రపురం(సిరి న్యూస్ 08):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో స్థానిక మహిళామణులు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్ప నగేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, రాజకీయాలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు.మహిళల ఐక్యతతో సమాజం మరింత బలపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

# భానూరు మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్ చెరు, మార్చి 8, (సిరి న్యూస్):** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండల పరిధిలోని భానూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్య శిబిరం అభినందనీయం



- కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి

**జిన్నారం మార్చ్ 8 (సిరి న్యూస్ )** బొల్లారం డివిజన్ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల నేపథ్యంలో ఆదివారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలో మా అంబి సేవా సమితి అధ్యక్షులు దిననాథ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వినాయక ఆసుపత్రి వైద్య బృందం చే నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... పారిశ్రామిక వాడలోని పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు శిబిరం ద్వారా అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన మా అంభి మహిళా సేవా సమితి సభ్యులుతో పాటు వైద్య సేవలు అందించిన ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్య శ్రద్ధ పాటించాలని సూచించారు. వైద్య శిబిరంలో వైద్య బృందం దాదాపు 300 మంది మహిళలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది. నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నిహారిక రెడ్డి, గోపాలమ్మ,కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, రాజ్ గోపాల్, రాజారాం, దుర్గవతి దేవి, ప్రమీలదేవి, పరంశీల, ఆశ, పునందేవి, లకన్ సింగ్, మహేందర్ రెడ్డి, ఉద్యానంద్, ధర్మేందేర్, శ్రవణ్, జితేందేర్ యాదవ్, ఉమాకాంత్,మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, కాలనీ మహిళలు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వవిజేతగా భారత్



**కొల్చారం మార్చ్ 08 (సిరి న్యూస్)** ముచ్చటగా మూడోసారి ప్రపంచ 20 20 వరల్డ్ కప్ గెలవడంతో కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు పోచం శెట్టిపల్లి చౌరస్తా టీ జంక్షన్ వద్ద మూడుసార్లు భారతదేశం ప్రపంచ వరల్డ్ కప్ విజయం సాధించడంతో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా ప్రజలు యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ కేరింతలు కొట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఏడు పాయల డైరెక్టర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ శంకర్ గుప్తా తెరాస నాయకులు గడ్డమీది నాగరాజు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



# నిర్లక్ష్యంగా విద్యుత్ కనెక్షన్..!

- షాక్ తగిలి నిండు ప్రాణం బలి



**నార్సింగి, మార్చి 8 (సిరి న్యూస్):** బట్టలు ఆరబెట్టే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం నార్సింగి పట్టణం లో చోటు చేసుకుంది. స్థానిక ఎస్.ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం మెడ్చల్ మండలం అత్వెల్లి గ్రామానికి చెందిన శ్యాంసుందర్ రెడ్డి (40) తన భార్య భార్గవి తరపు బంధువుల పెళ్లి కోసం ఈ నెల 5 న కుటుంబం తో కలిసి నార్సింగి కి వచ్చాడు. ఆదివారం 8 న ఉ 10:30 ప్రాంతంలో స్నానం అనంతరం ఇంటి ముందు ఉన్న తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి ఇంటి వద్ద జీ.ఐ వైర్ పై లోదుస్తులు ఆరబెట్టగా తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి ఇంటి నుంచి ఆ వైర్ కు కరెంట్ కనెక్షన్ ఉండడం వలన విద్యుత్ షాక్ తగిలింది. గమనించిన తమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానికులు వెంటనే అతన్ని విడిపించి నార్సింగి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. జీ.ఐ వైర్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం ప్రమాదమని తెలిసినా నిర్లక్ష్యంగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం వల్లే తన భర్త మృతి చెందాడని మృతుడి భార్య చేసిన ఫిర్యాదు మేరకు తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు తీసుకుంటున్నామని ఎస్.ఐ బీమరి సృజన తెలిపారు.

# తెల్లాపూర్‌లో రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలు

- 80 మంది జాతీయ స్థాయికి ఎంపిక



**రామచంద్రపురం(సిరి న్యూస్ 08):** తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెల్లాపూర్‌లోని ఏకలవ్య స్పోర్ట్స్ హబ్‌లో రాష్ట్ర స్థాయి ఆర్చరీ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి మొత్తం 286 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులలో నుంచి 80 మందిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య స్పోర్ట్స్ హబ్ నిర్వాహకులు అంజనేయులు గౌడ్, సాయి ప్రసీద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోచ్‌లు గంగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# నియోజకవర్గ అభివృద్ధిపై ఆదర్శ్ రెడ్డితో బీఆర్ఎస్ నాయకుల భేటీ



**రామచంద్రపురం(సిరి న్యూస్ 08):** పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతంపై బీఆర్ఎస్ నాయకులు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డిని గడ్డపోతారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్లు మల్లేష్ ముదిరాజ్, గణేష్ ఠాకూర్, శ్రీనివాస్ తదితరులు కూడా ఆదర్శ్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతం, స్థానిక ప్రజా సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభించిన

# ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, మార్చి 8, (సిరి న్యూస్)** పటాన్ చెరు డివిజన్ పరిధి లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎచ్ పీ వీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆదివారం నాడు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు వయస్సు గల ఆడపిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగలక్ష్మి, ఆస్పత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కంకర శీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.